## కామెడీ కథ

# శ్రుతిమించితే...

"ఏమండోయ్ ఆండాళ్ళమ్మ గారూ, నేనొచ్చా..."

మార్నింగ్ వాక్ నుండి తిరిగొచ్చిన సీతాపతి భార్యని గట్టిగా పిలిచాడు. లోపలి నుంచి ఉలుకూ పలుకూ లేదు. సీతాపతికి సరదాగా వుంది. అంతే, భార్యని ఉడికించాలనుకున్నప్పుడల్లా ఎక్కడెక్కడి పేర్లో పెట్టి పిలుస్తూంటాడు. ఆవిడ ఎంత ఉడుక్కుంటే అంతనికంత సంబరం.

"ఓహో ఓరుగల్లు వరాలక్ష్మ్మ, నేను వచ్చా."

మరికాస్త గట్టిగా అరిచాడు. హడావిడిగా వచ్చింది సీతాపతి భార్య సీత.

సీతని పెళ్ళి చేసుకుని సీతాపతి అన్న పేరుని సార్థకం చేసుకున్నాడు సీతాపతి

ఆమె గీచిన గీటు దాటడు. పెట్టింది తిని చెప్పినట్లు మసలుకుంటాడు.

చెప్పుకోదగ్గ సతీవ్రతుడు. అలాగని సీత ఏమీ గయ్యాళి కాదు. ఏమీ ఏమిటి? అసలే కాదు. సీతాపతి అంటే సీతకి చాలా ఇష్టం, గౌరవం, ప్రేమ, భక్తి ఇలాంటివన్నీ చాలా వున్నాయి. ముందసలు భర్త గురించి ఆలోచించిన తర్వాతే తన గురించి ఆలోచిస్తుంది సీత. అంతటి పతివ్రతామతల్లి. అందుకే భర్త సరదాగా సహస్ర నామాలతో పిలిచినా ఆ సమయంలో కాస్త ఉడుక్కుంటుంది తప్పితే, అతని సేవలలో మాత్రం ఏ విధమయిన లోటూ చేయదు.

అసలు చుట్టపక్కాలందరిలో ఆదర్శదంపతులని వీళ్ళకి మంచి పేరుంది.

అందుకే సీతాపతి రకరకాలగా సంబోధిస్తున్నా తన కర్తవ్యాన్ని మటుకు ఖచ్చితంగా అమలుపరుస్తూ అతని చేతికి గ్లాసందించింది సీత. అందులో వున్న ద్రవ పదార్థం చూసి తెల్లబోయాడు సీతాపతి.

"ఇదేమిటి? కాఫీకి బదులు ఇవేవో నీళ్ళిచ్చావేమిటి?" అని అడిగాడు.

"అవేమీ ఉట్టి నీళ్ళు కాదు నిమ్మరసం, తేనె" అంది సీత గంభీరంగా.

"ఈ నీళ్ళెందుకు నాకు? కాస్త కాఫీ ఇయ్యి. తొందరగా బయలుదేరాలి" అన్నాడు.

"మీరు కాఫీ తాగకూడదు. మార్నింగ్ వాక్ నుంచి వచ్చాక నిమ్మరసం, తేనె కలిపిన నీళ్ళు తాగితే చాలా మంచిదిట."

"ఎవరు చెప్పారు?" విసుక్కున్నాడు సీతాపతి.

"ఒకరు చెప్పాలా? పుస్తకాల్లో రాసున్నాయి కదా!"

"ఆహా! తమరు మెడికల్ జర్నల్స్ ఎప్పటి నుంచి చదువుతున్నారు సరస్వతిగారూ?" వెటకారంగా అన్నాడు.

"ప్రత్యేకంగా అవే చదవాలా? ఏ మేగజైను చదివినా వాటిలో ఒక పేజంతా ఆరోగ్యసూత్రాలే వుంటాయి"

"ఏమిటీ? అందర్నీ కాఫీ మానేసి నిమ్మకాయ నీళ్ళు తాగమనా?"

"అందర్నీ ఏం కాదు. మీలాగ నలభయ్యేళ్ళు దాటిన వాళ్ళందరూ జాగ్రత్తగా వుండాలని"

"అందుకే కదా దుర్గాదేవీ, పట్టుబట్టి మార్నింగ్ వాక్‌కి పంపుతున్నావు"

"ఆ వాక్ అయ్యాక గుండెల్ని నీరసపరిచే ఆ పాడు కాఫీకన్నా ఈ నిమ్మరసం ఎంతో మంచిది. మీకెందుకు, మీరూరుకోండి. నేను కాస్తో కూస్తో చదువుకున్న దాన్నే కదా! మీ ఆరోగ్యం గురించి ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలో నాకు బాగా తెలుసు."

సీతాపతికి గాభరాలాంటిది వచ్చింది.

"శాంతించు చాముండేశ్వరీ, అయినా నా ఆరోగ్యానికేమొచ్చిందిప్పుడు చెప్పు? గుండులా వున్నాను" తనను చూసుకుని తనే మురిసిపోయాడు.

"చాల్లెండి, మీ దృష్టి మీకే తగిలేను. పైకి గుండులా కనిపించినంత మాత్రాన లోపల గుండె నిబ్బరంగా లేదని ఏమిటి నమ్మకం? నలభయ్యేళ్ళు దాటేక హార్ట్ అటాక్ ఎప్పుడయినా రావచ్చుట. చాలామంది డాక్టర్లు హెచ్చరిస్తున్నారు తెలుసా?" తన పరిజ్ఞానం సగర్వంగా బయటపెట్టింది సీత.

"అయ్యబాబోయ్! నువ్వింతమంది డాక్టర్లనెప్పుడు కలిసావు జగన్మాతా?" ఆందోళనగా అడిగాడు

సీతాపతి అమాయకత్వానికి సీత జాలిపడింది. అసలీమధ్య కొన్ని కొన్ని హాస్పిటల్స్‌లో కొన్ని కొన్ని సీజన్స్‌లో టెస్టు చేయించుకుందుకు డిస్కౌంట్లు కూడా ఇస్తున్నారు. ఒక్క గోల్డ్‌కార్డు కొనుక్కుంటే ఏడాదిపాటు ఏ టెస్టు అయినా చేయించుకోవచ్చు. ఈయనకివన్నీ ఎందుకు పట్టవో అనుకుంది.

"ఈమాత్రం తెలియడానికి డాక్టర్లు కూడా ఎందుకండీ? ఏ వీక్లీ చూసినా, ఏ మంత్లీ చదివినా తెలుగులో, ఇంగ్లీషులో, రేడియోలో, టీవీల్లో అన్నిచోట్లా ఈ డాక్టర్ల సలహాలే కదా! ఒక స్త్రీ గర్భిణిగా వున్నప్పుడు ఎటువంటి ఆహారం తీసుకోవాలో, ఎదిగే పిల్లలకి ఎటువంటి ఆహారం ఇవ్వాలో అన్నీ అందులో వుంటాయి తెలుసా? ఇంతేకాకుండా నలభయ్యవ పడిలో పడినప్పటి నుంచి మనం మన ఆహారపుటలవాట్ల గురించి ఎంత జాగ్రత్తగా వుండాలో అన్నీ వివరిస్తారు తెలుసా?" ఉత్సాహంగా చెప్పింది సీత.

సీతాపతి గుండె గొంతులోకి వచ్చింది.

"ఆ! నలభయ్యేళ్ళు రాగానే కొవ్వు పదార్థాలు తినడం బాగా తగ్గించెయ్యాలి. వేపుళ్ళు, నూనె పదార్థాలు తినకూడదు. ఇంకా ఆకు కూరలు ఎక్కువ తినాలి. మళ్ళీ పీచు పదార్థం వున్న ఆహారం తీసుకుంటూండాలి."

ఒక్కొక్కటీ చెపుతూ, ఒక్కొక్క వేలూ మడుస్తున్న సీత ఎదురుగా చూస్తే అక్కడ సీతాపతి లేడు. భార్యతో వాదించడమన్నది అతను ఇష్టపడని విషయం. అందుకే బాత్‌రూమ్‌లో దూరి తలుపేసుకుని తన్ను తాను విజయవంతంగా రక్షించుకున్నాడు.


తియ్యటి ప్రేమయినా సరే ఎక్కువయితే వెగటొస్తుంది. శృతి మించినది ఏదయినా సరే అభాసుపాలవుతుంది. ఈ దంపతుల విషయంలోనూ అదే జరిగింది. సీతాపతి మీద సీతకు గల విపరీతమయిన ప్రేమ ఆమెను వివశురాలిని చేసింది. అతనికివ్వవలసిన బేలెన్స్‌డ్ డయిట్ గురించి సీత మరింత జాగ్రత్తగా డాక్టర్ల సలహాలు వింది. చూసింది, చదివింది. అవన్నీ విజయవంతంగా సీతాపతి మీద ప్రయోగించింది.

పాపం సీతాపతి! భార్యకు తన మీద గల ప్రేమను కాదనలేడు. అలాగని ఆకలికి ఆగనూ లేడు. మధ్యేమార్గం కనిపెట్టాడు.

అదేమిటో, సీత అన్ని రకాల జాగ్రత్తలూ తీసుకుంటున్నా సరే, ఆమె భయపడినంతా అయ్యింది. సీతాపతికి కడుపులో గాస్ ఫార్మయింది. మందులు మొదలు పెట్టింది. అలవాటయిన భోజనం పడపోవటంతో నీరసం మొదలయింది. నీరసానికి

గుర్తుగా కాళ్ళు చేతులు టడదడలాడడం, విపరీతంగా కాళ్ళు లాగుతుండడం అన్నీ మొదలయ్యాయి. డాక్టర్లనడిగితే నరాల నిస్సత్తువగా తేల్చారు.

సీత హడలిపోయింది. సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌లో జేర్పించి అన్నిరకాల టెస్టులూ చేయించింది. వేలకు వేల డబ్బు మంచినీళ్ళలా ఖర్చుపెట్టింది. కనపడ్డ వాళ్ళందరికీ అతని రిపోర్టులు చూపించి సలహాడిగింది. ఇక్కడ కూడా సీత అల్లోపతిని, ఆయుర్వేదాన్ని, హోమియోపతినీ సమానంగా ఆదరించింది. ప్రతి ఒక్కరి సలహానూ తు.చ. తప్పకుండా పాటించింది. మరింక టెన్షన్ తట్టుకోలేక విజయవాడలో డాక్టరుగా ప్రాక్టీసు చేస్తున్న అన్నగారు శేఖరంను పనిగట్టుకుని హైదరాబాదు రప్పించింది. అన్నగార్ని చూడగానే భోరున ఏడ్చి తన భారాన్ని దించుకుంది సీత.



శేఖరం రిపోర్ట్సన్నీ జాగ్రత్తగా పరిశీలించాడు. సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ కనుక అనావ యితే ప్రతి చిన్న టెస్టూ చేసారు వాళ్ళు. అవన్నీ చూసి, భార్యాభర్తలిద్దరినీ కూర్చోబెట్టి ప్రశ్నలడగడం మొదలుపెట్టాడు.

''బావగారి రిపోర్టులన్నీ క్లీన్‌గానే వున్నాయి కదమ్మా. మరి నన్నెందుకు అర్జంటుగా రమ్మన్నావు?'' అడిగాడు.

''డాక్టరువయ్యుండి కూడా ఇలా మాట్లాడతావేమిరా? ఆయనకు ప్రమాదకరమయిన జబ్బేదో లేకపోతే ఇన్ని టెస్టులు చేస్తారా? ఒకవేళ ఆపరేషనదీ అవసరమయితే నువ్వు దగ్గరుంటావని రమ్మన్నాను. అదీ తప్పేనా?'' నిష్ఠూరంగా అంది సీత.

''ఏంటి జగజ్జననీ! నాకేదో జబ్బంటూ వచ్చేస్తే, నువ్వు వీర లెవెల్లో సేవలు చేసేసి పతివ్రతల లిస్టులోకెక్కిపోదామనా?'' జోక్ చేసాడు సీతాపతి భార్యని.

ఈసారి నిజంగానే ఉడుక్కుంది సీత.

''సీతా, నువ్వు ముందు స్థిమితపడు. బావగారిని నేను కనుక్కుంటాను కదా! ఏమండీ బావగారూ, ఏమిటసలు మీ కంప్లైంటు? తలనొప్పా? కడుపునొప్పా? కడుపులో మంటా? అజీర్ణమా?'' అడిగాడు.

''మీ చెల్లెలు పడే గాభరా తప్పితే మరి నాకే కంప్లైంటూ లేదోయ్ బామ్మర్దీ'' ధీమాగా చెప్పాడు.

''నాదా గాభరా? మొన్న రాత్రంతా కడుపులో నొప్పని మెలికలు తిరిగి పోలేదూ? నిన్నంతా కడుపులో వికారంగా వుందని అభోజనంగా పడుకోలేదూ?'' నిలదీసింది సీత భర్తని.

సీతాపతి తడబడ్డాడు.

''అంటే మొన్న కడుపులో మంటొచ్చిందంటే కారణం వుంది మరి. నిన్నయితే బయట హోటల్లో భోజనం చేసొచ్చేసాను. ఇంటికొచ్చాక బయట తిన్నానంటే సీత బాధపడుతుందని కడుపులో వికారంగా వుందని వద్దన్నాను.''

''మరి మొన్న కడుపులో మంటకి కారణం?'' వదలదలచుకోలేదు సీత.

''మొన్న మరి హోటళ్ళన్నీ బంద్. ఆకలికి ఆగలేక ఇంక రోడ్డు ప్రక్కన మిర్చిబజ్జీలు ఎక్కువగా తినేసేను. అందుకే కడుపులో మంట.''

సీత కళ్ళనీళ్ళ పర్యంతమయ్యింది. శేఖరం ఆరా తీసాడు.

''బావగారూ! ఆకలి అంటున్నారు. ఇంట్లో సీత వంట చేయడం లేదా?'' అడిగాడు.

''చెయ్యకేం? నాకు ప్రొద్దుగూకులూ ఆయన భోజనం గురించి ప్లాన్ చేయడానికే సరిపోతుంది'' నిజం చెప్పింది సీత.

సీతాపతి మరి దాచుకోలేకపోయాడు.

''ప్రొద్దుగూకులూ ప్లాన్ చెయ్యడానికే సరిపోతుంది, కానీ తయారు చెయ్యడానికి కాదు. ఆకలితో కరకరమంటూ కంచం ముందు కూర్చుంటే నీళ్ళు కారుతున్న కూరలూ, అట్టముక్కల్లాంటి రొట్టెలూ కంచంలో ప్రత్యక్షం. లంచ్ టైములో బాక్స్ విప్పితే రెండు వెల్లుల్లి రేకలూ, నాలుగు ముల్లంగి ముక్కలూ, ఒక అరటిపండూ వుంటాయందులో. ఆఖరికి కమ్మటి కాఫీకి కూడా నో

జి.ఎస్. లక్ష్మి

కోలేదు నేను''

సీతకీసారి ఏడుపే వచ్చే[...]ంది.

''అవునండీ, మీకలాగే [...]ుంటుంది. మీరు ఆరోగ్యంగా వుండాలనీ, [...] గుండె టక్కున ఎక్కడా ఆగిపోకూడదనీ, [...]ుస్తకాలన్నీ చదివి, రేడియో విని, టీవీ చూసి [...]రిగ్గా సమతులమైన ఆహారాన్ని తయారుచేసి [...]ెడుతుంటే, అవి తినడం మానేసి, రోడ్డు [...]దమ్మే ప్రతి చెత్తా తిని, లేని రోగాలన్నీ తెచ్చు[...]ని నామీద విరుచుకుపడండి.''

శేఖరానికి కేసు అర్థమైపో[...]యింది. పతిదేవుని మీద గల విపరీతమయిన [...]ుమతో సీత కొన్ని బేసిక్ థింగ్స్ మరిచిపోయి[...]ి. డాక్టర్లు చెప్పిన సలహాలన్నీ సరయినవే. కా[...] దానిని తనకి అన్వయించుకోవడంలోనే సీత [...]ప్పట[...]డుగు వేసింది.



## నగలపై మోజులేదు

**గ్లామర్‌గాళ్ రమ్యకృష్ణ [...]ాళ్ల బామ్మ దగ్గర ఓ వడ్డాణం వుండేదట. అది తాను పెద్దయ్యాక ఇస్తానని చెప్పిందట. తను పెద్దయ్యాక పెద్ద ఉద్యోగంలో చేరి ఈ [...]డ్డాణంతోపాటు ఏడు వారాల నగలు చేయించుకుంటానని వాళ్ల బామ్మతో రమ్యకృష్ణ చెప్పేదట. కానీ ఇప్పుడు బంగారు నగలం[...] బొత్తిగా మోజే లేదు నాకు-అంటుంది రమ్య.**

-శ్వేత

సహజంగా సీతాపతి [...]ండిపుష్టి కలవాడు. అతను పట్నంలో చదువుకు[...]న్నాళ్ళూ వాళ్ళమ్మ కాంతమ్మగారు పల్లెటూరి[...] కాపురం ఎత్తిపెట్టి, కొడుకు దగ్గరుండి వెచ్చ వె[...]గా వండి పెట్టేవారు. పెళ్ళయ్యాక మరి సీత కూ[...] అతని ఇష్టాలు తెలుసుకుని మామూలు కూర[...] కాకుండా చపాతీలు, మసాలా కూరలూ నేర్చుక[...] మరీ చేసి పెట్టేది. అసలు అతని స్వభావం ఎ[...]వంటిదంటే- పప్పు, కూర, పచ్చడి, పులుసు... ఇలాగ అన్ని ఆధరువులూ వేసి సీత కడుపుని[...]ా భోజనం పెట్టినప్పుడు కూడా పెరుగన్నం చివరలో వుండగానే ''మధ్యాహ్నం టిఫినేం [...]స్తున్నావోయ్ అన్నపూర్ణా?'' అనడిగే తత్వం[...] మధ్యాహ్నం రుచి రుచిగా టిఫిను, రాత్రి మ[...] వెరైటీ కూరలతో చపాతీలు, ఇవన్నీ కాక మ[...] మధ్యే పానీయాల వంటివన్నీ వుండనే వున్నాం[...]. అటువంటి సీతాపతిని ఒక్కసారిగా అజీర్తి ర[...]కి పెట్టినట్లు డయిట్‌లో పెట్టేసింది సీత. తట్[...] కోలేకపోయాడతను. సీతతో వాదించలేడు. అల[...]ని ఆకలికి తట్టుకోలేడు. ఇంకేం చేస్తాడు మ[...]? మధ్యే మార్గమొక్కటే. అదే బయట హోట[...]్ళలో తినడం. ఆ పనే చేసాడు.

అసలే దొంగతనంగా తి[...]టున్నానన్న బాధ... అదీకాక టైమూ అదీ చూసుకోకుండా ఏది ఎక్కడ దొరికితే అది తినడం. ఇవన్నీ కలిపి సీతాపతి మీద ప్రభావం చూపెట్టాయి.

మరిగించి మరిగించిన ఇరానీ టీ కడుపులో తిప్పడం మొదలుపెట్టింది. కాగి కాగి వున్న నూనెలో వేయించిన సమోసాలు వాటి ప్రభావం చూపెట్టాయి. వండినది ఏ కూరో ఏ కెమికల్ [...]లో కూడా తెలుసుకోలేని కూరలు కడుపులో గుడగుడ మన్నాయి. ఉడికీ ఉడకని అన్నం, కాలీకాలని రొట్టెలూ అతన్ని అల్లరి పెట్టాయి. ఫలితం- అచ్చ తెలుగులో చెప్పుకోవాలంటే కడుపు పాడయింది. జీర్ణక్రియ దెబ్బతింది. కక్కలేక, మింగలేక సతమతమయ్యాడు. సీతాపతి మీద సీతకు గల [ప్రే]మ హాస్పిటళ్ళ చుట్టూ తిరిగి, టెస్టులు చేయించుకుని, రిపోర్టులు తీసుకోవడం దాకా వచ్చింది. [ఆ] ప్రేమ ఎంత మితిమీరి పోయిందంటే, ఆఖరికి సీత- సీతాపతికి ఆపరేషన్ అనివార్యం అనే ఆలోచన కూడా వచ్చేటంత వరకూ పోయింది. ఇదివరకు ఊళ్ళల్లో సూదిమందు ఇచ్చిన డాక్టరే గొప్పవాడుగా చలామణీ అయ్యేవాడు. ఇప్పుడు సీతవంటి మిడిమిడి జ్ఞానం కలవారికి ఆపరేషన్ అనే మాట [...]గా అనిపిస్తోంది. పాపం సీతాపతి భార్య మీద గల [ప్రే]మతో, ఆమె మాటను కాదనలేక ఒంటికి తెచ్చుకున్నాడు. ఇదంతా వివరంగా శేఖరం- సీతకి నచ్చచెప్పాడు. ఆమెకింకా బాగా అర్థమవడానికి వాళ్ళ పెద్దనాన్న కూతురు రమ విషయం కూడా ఉదహరించాడు.

''రమకేమయిందిరా? అది కడుపుతో వుంది కదా? కులాసాగా వుందా?'' అనడిగింది ఆత్రుతగా.

''ఆ! నీకు చెల్లెలే కదా అది. కడుపు[...] వున్నావు కనుక ఆకుకూరలు బాగా తి[...] డాక్టర్లు సలహా ఇచ్చారుట. అదేమో ఇంక [...]లిన పప్పులూ, కూరలూ తినడం మా[...] ప్రొద్దుగూకులూ పాలకూర, తోటకూ[...] పుదీనా లాంటివి మాత్రమే తినడం మొద[...]ట్టింది. ఒట్టి ఆకుకూరలు మాత్రమే తి[...] ఏమవుతుంది? నీరసం, లోబీపీ వచ్చేసా[...] మళ్ళీ దానిని నార్మల్ కండిషన్‌కి తీసుకురా[...]నికి నెల్లాళ్ళు పట్టింది. అందుకని ఓ సీత[...] తల్లీ, బావగారికి మామూలుగా ఆయ[...] ఎప్పుడూ చేసే భోజనం పెట్టు. నూనె [...]ర్థాలు ఎక్కువ తినవద్దంటే అసలు నూనె [...]కుండా కూరలు ఉడకపెట్టుకుని తిన[...] కాదు. కాఫీకన్నా పళ్ళరసం మంచిదంటే పూర్తిగా కాఫీ మానేయడమూ కాదు. అలవాటయి[...] మోతాదు మించకుండా ఒక కప్పు కాఫీ తా[...]డంలో ఏమీ తప్పులేదు. బావగారికి అలవాటయి[...] భోజనం ఆయనకి పెట్టు. ఏదీ అతి మటుకు [...]కిరాదు.''

శేఖరం మాటలు సీతాపతికి అమృత గుళిక[...] అయ్యాయి.

''ఓ కాశీవిశాలాక్షీ అసలు నువ్వు ఈ డాక్టరు సలహా పాటిస్తే బాగుంటుందేమో?''

సీతకి కళ్ళనీళ్ళ పర్యంతమయింది. తన మిడిమిడి జ్ఞానంతో భర్తనెంత హింసకి గురిచేసిందో తల్చుకుని బాధపడింది.

''ఎంత పాపిష్టిదాన్నండి. మిమ్మల్నింతకా[...] ఎంత బాధపెట్టానో?'' నిజాయితీగా పశ్చాత్తాపడింది సీత.

''అంటే ఇవాళ మేము మృష్టాన్న భోజనం ఆశించవచ్చా ఆంధ్రమాతా?''

ధైర్యం చేసాడు సీతాపతి. శేఖరం అడ్డు[...]న్నాడు.

''అమ్మా, అపర దయాసాగరీ, ఆగు త[...]. ఇన్నాళ్ళూ నువ్వు మాడ్చిన పాపానికి బావ[...] పేగులు అంటుకుని పోయాయి. ఒక్కసారి[...] నువ్వు బొబ్బట్లు, గారెలు పెట్టడం మొదలుపె[...]వంటే డేంజర్. చూడు తల్లీ, ఏదయినా సరే [...] మించకూడదు. అది పతిదేవులమీది ప్రేమ[...] సరే, భోజనమయినా సరే'' అన్నాడు శేఖరం [...] ఉడికిస్తూ.

కానీ ఈసారి సీత ఉడుక్కోలేదు. ఇంకా [...] వంటివారు ఈ ఆంధ్రదేశంలో ఎంతమంది [...] వచ్చో తార్కికంగా ఆలోచించడం మొద[...]ట్టింది.